# విదురనీతి కథలు

(మహాభారత విదుర నీతులకు కమనీయ కథారూపం)



సూర్యప్రసాదరావు

# విదురనీతి కథలు

## (మహాభారత విదుర నీతులకు
## కమనీయ కథారూపం)

సూర్య ప్రసాదరావు



**స్వరాజ్యలక్ష్మి ప్రచురణలు**

ఖమ్మం.

**VIDURA NEETHI KATHALU (విదురనీతి కథలు)**

(Stories based on VIDURANEETHI OF MAHABHARAT)

By

**SURYA PRASADA RAO**

©Author

సర్వహక్కులు రచయితవి

First Edition

September, 2013

Copies : 1000

**Price: Rs. 100/-**

Cover Page & Type Setting:

Smt K.Lalitha

Sri K.Laxminarayana

Mamillagudem, Khammam

**Cover Page Art:**

**SRI GOPALAKRISHNA**

**Printers: Shanti Sri Printers, Vijayawada.**

**For Copies :**

**SRI M.SURYA PRASADA RAO**

Retired Lecturer

H.No. 5-6-18/B, Pakabanda Bazar,

Behind Petrol Bunk,

KHAMMAM- 507 001,

Cell: 9885156844, Ph.08742-221151

email: marojusprao@yahoo.co.in,

marojusuryaprao@gmail.com

## విషయ సూచిక


| | |
|---|---|
| | పేజీ.నం |
| 1. సుఖాన్ని ఇలా స్వంతం చేసుకోవచ్చు! | 01 |
| 2. అతడే కులీనుడు! | 08 |
| 3. పండిత పితః పరమశుంఠః | 14 |
| 4. మదించిన సింహం కూడా జింకే! | 21 |
| 5. ఇచట సన్మానములు చేయబడును! | 28 |
| 6. అతడే నాయకుడు! | 34 |
| 7. పన్నులెన్నువాడే ఆపన్నుడు | 40 |
| 8. స్థితప్రజ్ఞుడు! | 45 |
| 9. ఇచట సన్మానములు తిరస్కరించబడును! | 52 |
| 10. చెప్పకు... చేసి చూపించు! | 59 |
| 11. అతడే జ్ఞాని! | 66 |
| 12. ఏకాకిగా జీవించకు! | 73 |
| 13. కవిత్వమంటే.. ఆషామాషీ కాదు | 78 |
| 14. ఉపాయం తెలిసిన వాడు | 84 |
| 15. క్లాసుకు రాని బుద్ధి మంతులు | 90 |
| 16. కార్యదక్షుడు | 97 |
| 17. కర్మిష్ఠుడు | 104 |
| 18. ఆ నలుగురికీ నిద్రపట్టదు! | 110 |
| 19. అనుసరించేవారు ఐదుగురే | 115 |
| 20. ఆశ్రయించేవారు ఆరుగురు | 121 |
| 21. సత్‌పురుషుల లక్షణాలు | 126 |
| 22. సప్త లక్షణాలుంటే... సుఖీభవ! | 132 |
| 23. అష్ట లక్షణాలు.... అష్టైశ్వర్యాలు | 139 |
| 24. సృష్టిలో తియనిది | 145 |
| 25. మనశ్శాంతి ఇలా దొరుకుతుంది! | 153 |
| 26. వీరిని అర్థించరాదు! | 159 |

# సుఖాన్ని ఇలా స్వంతం చేసుకోవచ్చు

"చదువుకోవడం పూర్తయిందిరా.... తాతా।" పుస్తకం మూసి రాత్రిపూట టైం చూచుకొని లేస్తున్న మనవడిని తాతయ్య అడిగాడు.

"అక్క ఎప్పుడో బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిపోయిందిగా!" మనవడు సమాధానం చెప్పాడు.

"నేనడిగిన ప్రశ్నకు సమాధానం అదికాదు... నువ్వు చదువుకోవడం పూర్తయిందా? అని.."

"లేదు తాతయ్యా! నిన్నటిది ఈరోజు చదువుకున్నాను!" మనవడు జవాబిచ్చాడు.

" మరి ఈ రోజు చదవాల్సిన చదువో"? తాతయ్య మళ్ళీ ప్రశ్నించాడు.

"రేపు చదువుకుంటాను!" మనవడు తాపీగా జవాబిచ్చాడు.

"రేపు చదవాల్సింది?" వాడి తండ్రి మరో ప్రశ్న వేశాడు.

తన తండ్రి మాటకు విలువిచ్చాడు.

బిక్క మొహం వేసుకొని చూస్తున్న మనవడిని తాతయ్య మందలించాడు.

" కనుకనే ఈ రోజు చదవాల్సిన చదువు ఈ రోజే పూర్తి చేయాలి!"

" అంటే ఏ రోజు చేయాల్సిన పని ఆ రోజే చేయాలన్న మాట... కదా మామయ్య గారూ!" కోడలు హాల్లోకి వస్తూ సంభాషణ కలిపింది.

"పూర్తి చేయలేకపోతే 'సోమరితనమని' అంటారు. అటువంటి వారు పురోగతి సాధించలేరనీ పెద్దలు చెబుతారు అవునా? నాన్నగారూ!" కొడుకు

తండ్రి వైపు చూచాడు.

"అందుకే అలసత్వము పనికి రాదనీ, సుఖానికి సోమరితనమే ఒక అవరోధమనీ 'విదురనీతి' చెబుతుంది!" తాతయ్య వాక్ప్రవాహం మొదలైందంటే... ఇక ఆగదని కొడుకు, కోడలుకూ తెలుసు!

తండ్రి నుండి సంప్రదాయ, సంస్కృతీ సంబంధమైన పరిజ్ఞానాన్ని రాబట్టుకోవడానికి తనుపయోగించిన చిన్న ఎత్తు సఫలమైనందులకు కొడుకు చిరునవ్వు నవ్వుకున్నాడు.

"విదురనీతి' అంటే ఏమిటి తాతయ్యా?" నిద్రకు ఉపక్రమించబోయే మనవరాలు కథ కోసమని బెడ్ రూమ్ నుండి హాల్లోకి వచ్చేసింది.

"విదురుడు' అంటే మహాభారతంలో కౌరవుల తండ్రి అయిన ధృతరాష్ట్రునికి సోదరుడు అవుతాడు. నీతి శాస్త్రాన్ని అధ్యయనం చేసి ఔపాసన పట్టి సందర్భాను సారంగా అనేక నీతులను ఆయన వినిపిస్తాడు"

"నీతులలో కూడా భేదాలున్నాయా!.... మామయ్యగారూ!"

కోడలు ఆశ్చర్యం ప్రకటించింది.

"ఔనమ్మా! ఆయన చెప్పిన నీతులలో రాజనీతులు, సామాన్య నీతులని రెండు భిన్న నీతులు వినిపిస్తాయి. ఇప్పుడు చెప్పబోయే నీతి జనసామన్యనీతి!..."

"ఎప్పుడు, ఎక్కడ, ఎలా, ఎందుకు చెప్పాడు తాతయ్యా!"

మనవరాలు తమాషాగా అడిగింది.

"మహాభారతంలో ఉద్యోగపర్వంలో ధృతరాష్ట్రుడు అజ్ఞాతవాసం ముగించుకొని వచ్చిన పాండవుల వద్దకు సంజయుని రాయబారిగా పంపిస్తాడు. ధర్మా ధర్మములు తెలుసుకు రమ్మనమని సంధి కుదురుతుందేమోనను ఆశతో పంపిస్తాడు".

"తిరిగి వచ్చిన సంజయుడేమంటాడు నాన్నగారూ?" తనయుడు సందేహం వినిపించాడు.

"పాండవుల పక్షానే ధర్మమున్నదని సంధి కుదరదని సంజయుడు వివరిస్తాడు. దానితో కలత చెందిన ధృతరాష్ట్రుడు విదురుని పిలిచి 'సోదరా! నిద్ర కలుగనీయకుండా అశాంతితో బాధపడుతున్న నాకు శ్రేయోమార్గము

ఉపదేశించమని అర్థిస్తే... ఆయన మనశ్శాంతి కలిగించే 'విదురనీతి' వినిపిస్తాడు'' తాతయ్య మొదటి నీతి వినిపిస్తాడు.

ముప్పై అయిదు సంవత్సరాలకు పైగా తెలుగు భాషాధ్యయనము, బోధన చేసి విశ్రాంతి జీవితం గడుపుతున్నా... అవిశ్రాంతంగా అక్కడక్కడా ఆయన సంస్కృతీ సంప్రదాయాల విశ్లేషణ వినిపిస్తూనే ఉంటారు. కొద్ది సమయమైనా తీసుకుని ఆయన నుండి నీతి కథలను వినే అవకాశం కోసం కాచుకున్న వారికి... అప్పటికి అందరికీ దొరికినట్లయింది.

"సర్వకాల సర్వావస్థలలో ప్రతీ వ్యక్తి సుఖాన్నే కోరుకుంటాడు. సుఖమయ జీవితానికి కావలసిన సంపదలు వస్తురూపం, భావరూపం అను రెండు రూపాలుగా ఉంటాయి. వస్తు రూప సంపదల రూపంలో ధన ధాన్యాలు, వస్తు వాహనాలు, ఇల్లు, వాకిలి మొదలైనవి కనిపిస్తాయి. భావరూప సంపదలలో ఆదరాభిమానాలు, సహాయ సహకారాలు, కీర్తి ప్రతిష్ఠలు ముఖ్యమైనవి. వానిని సాధించాలనే తపనను చిన్నతనం నుండే అలవాటు చేసుకుంటే ఆ సంపదలను స్వంతం చేసుకోవచ్చు! చేయవలసిన పని పట్ల ధ్యాస ఉండడం... కార్యసిద్ధికి ప్రయత్నించడం అత్యవసరం! అలసత్వం, ఉపేక్ష, వేచి చూచే ధోరణి ఉండకూడదనే విదురనీతి చెబుతోంది!'' తాతయ్య నెమ్మదిగా ఊపిరి పీల్చుకున్నాడు.

"ఆ విదురనీతి చెబుతారా.. మామయ్యగారు! కోడలు అడిగింది.

"చెబుతానమ్మా... తప్పకుండా చెబుతాను...

*దివసేనైవ తత్ కుర్యాద్ యేన రాత్రే సుఖంవసేత్*
*అష్టమాసేన తత్ కుర్యాద్ యేన వర్షాః సుఖం వసేత్*
*పూర్వే వయసి తత్ కుర్యాద్ యేన వృద్ధః సుఖం వసేత్*
*యావజ్జీవేన తత్ కుర్యాద్ యేన ప్రేత్యః సుఖం వసేత్"*

(విదురనీతి. తృతీయ. 66వ శ్లో, 67శ్లో)

తాతయ్య శ్లోకం పూర్తి చేసే సరికి పిల్లలు దిగ్భ్రాంతిగా చూడనారంభించారు.

"మీరు వివరిస్తే బాగుంటుంది నాన్నా!''

"అవును మామయ్యగారూ! అర్థం చెబితే... పిల్లలూ ఆనందిస్తారు''

"అలాగేనమ్మా!"

"డిటైల్డ్‌గా చెబుతారా తాతగారూ?" పిల్లలిద్దరూ ముక్తకంఠంతో అడిగారు.

"చెబుతానర్రా! జాగ్రత్తగా వినండి.

**'దివసేనైవ తత్ కుర్యాద్ యేన రాత్రే సుఖం వసేత్'**

రాత్రివేళ సుఖంగా నిద్రించాలంటే.... తనకూ ఇంటికి కావలసిన జాగ్రత్తలన్నీ పగటి పూటే తీసుకోవాలి. అంటే దిన కార్యక్రమానికి కావలసిన సంబారాలన్నీ సమకూర్చుకొని, ఆరగించి, తన పరిసరాలను భద్రం చేసుకొనిన తరువాతనే హాయిగా నిద్ర పోగలుగుతాం! అదే మొదటి పాదం యొక్క అర్థం!"

"రెండో పాదంలో ఏమయినా చెప్పారా? మామయ్యగారూ!" కోడలు అడిగింది.

"అప్పుడే పూర్తి కాలేదమ్మా। మరో మూడు ఉదాహరణలు కూడా చెప్పాడు.

**"అష్టమాసేన తత్ కుర్యాద్ యేన వర్షాః సుఖం వసేత్"**

"అంటే...ఏమిటి నాన్నా?" కొడుకు అడిగాడు.

"సంవత్సరంలో పన్నెండు మాసాలు, ఆరు ఋతువులున్నాయనుకుంటే... వానిని వసంత, గ్రీష్మ, వర్ష, ఋతువులని శరత్, హేమంత, శిశిర ఋతువులని పిలుచుకుంటాం. కానీ ఒక్క వర్ష ఋతువుకే విదురుడు ప్రాధాన్యత ఇచ్చాడు." తాతయ్య వివరించబోతుంటే...

"ఎందుకని మామయ్యగారూ?" కోడలు ప్రశ్నించింది.

ఏ పనీ చేయలేని, ఎక్కడకూ వెళ్ళలేని పరిస్థితి వర్షఋతువులో ఉంటుంది. ఏమీ సంపాదించలేని నిస్సహాయ స్థితి వర్షం సమయంలో కనిపిస్తుంది. అది ఎప్పుడు వస్తుందో తెలియదు. ఎప్పుడు పోతుందో తెలియదు. అందుకే దానికి విదురుడు నాలుగు మాసములు కేటాయించాడు! ఎనిమిది నెలలపాటు, కష్టపడి, శ్రమకోర్చి అవసరమైనవన్నీ సమకూర్చు కొనగలిగినప్పుడే వర్షాకాలంలో మనం సుఖంగా ఉండగలుగుతాం.. అనేది ఈ శ్లోక రెండవ పాదం సారాంశం. ఇక... మూడవ పాదానికి సజీవ ఉదాహరణ నేనే!"

'అదేమిటి తాతయ్యా?" మనుమడు అడిగాడు

"నేను వృద్ధాప్యంలోకి ప్రవేశించాను గదరా? అందుకనే వృద్ధాప్యంలో హాయిగా జీవించాలంటే ఎలా ఉండాలో కూడా మూడోపాదంలో చెబుతాడు"

**"పూర్వే వయసి తత్ కుర్యాద్ యేన వృద్ధః సుఖం వసేత్"**

"అంటే ఏమిటి తాతయ్యా?" మనవరాలు అడిగింది!

"వృద్ధాప్యంలో సుఖంగా ఉండాలంటే యుక్త వయస్సునుంచే దేహ దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలి. శ్రమకోర్చే శరీరాన్ని నిర్మించుకోవాలి. బాధలకు తట్టుకొనగలిగే మనోనిబ్బరాన్ని అలవరచుకోవాలి. యుక్త వయస్సులోనే వివాహం చేసుకోవాలి. వృద్ధాప్యం వచ్చే సమయానికి పిల్లలను తనంతవారుగా, తయారు చేయాలి! వీలుంటే తనకంటే గొప్పవారుగా తీర్చిదిద్దాలి. ఇప్పుడు మీ నాన్న, అమ్మల నీడలో నేను ఎంత హాయిగా ఉన్నానో... అప్పుడు అందరూ అలానే ఉంటారు!" అభినందన పూర్వకంగా తాతయ్య కొడుకు వైపు కోడలి వైపు చూచాడు.

తమ తల్లి దండ్రుల గొప్పతనమేమిటో... అప్పుడు ఆ చిన్నారులకు అర్థమైంది.

వారి కళ్ళలో కూడా అభినందనల వెలుగులు విరబూచాయి.

చిరునవ్వు చిందించడం మినహా ఏమీ జవాబివ్వని వారిని చూచి..

"మరి ఆఖరి శ్లోకపాదం చెప్పాలిగదా?" తాతయ్య ముగించబోతూ అన్నాడు.

'చెప్పండి నాన్నగారూ!" కొడుకు అడిగాడు.

***"యావజ్జీవేన తత్ కుర్యాద్ యేన ప్రేత్య సుఖం వసేత్।***

మరణానంతర సుఖమైన ముక్తి మార్గ అన్వేషణ కోసం, ధర్మాన్ని ఆశ్రయించమంటాడు! పరమాత్మలో విలీనమై పరవశించే పవిత్ర క్షణం కోసం జీవితాంతమూ ధర్మ మార్గాన్ని అనుసరించడానికి తాపత్రయపడాలని సలహా ఇస్తాడు" తాతయ్య ముగించబోతుంటే...

"ధర్మమంటే ఏమిటి మామయ్యగారూ?" కోడలు అడిగింది.

"మనం చేయవలసిన కార్యాన్నే ధర్మమంటారమ్మా! మీరిద్దరూ గృహస్థాశ్రమ ధర్మం నిర్వహిస్తున్నారు. పిల్లలు కౌమార ధర్మం, విద్యార్థి ధర్మం నిర్వహిస్తున్నారు. నేను వానప్రస్థాశ్రమధర్మం నిర్వహిస్తున్నాను! ఇదే ధర్మమంటే!"

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2467**

* * *